www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 25 డిసెంబర్ 2022



సురుచికి జాతీయ పురస్కారం

ప్రజాశక్తి -మండపేట

తాపేశ్వరం మడత కాజా మాత్ర సంస్థ సురుచి ఫుడ్స్ టాప్‌పెర్ఫార్మర్ అవార్డు దక్కించుకున్నట్లు సంస్థ పిఆర్ఒ వర్మ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పంజాబ్‌లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ మిఠాయి, నమ్కిన్ కన్వెన్షన్- ఎక్స్ పో జరిగిందని ఈ షోలో భారతదేశ మిఠాయి దిగ్గజాలైన 25వేల మంది వర్తకులు పాల్గొన్నారన్నారు. నూతన టెక్నాలజీ, లేటెస్ట్ ట్రెండ్స్ తదితర అంశాలకు సంబంధించి ఫెడరేషన్ ఆఫ్ స్వీట్స్, నమ్కిన్ మానుఫ్యాక్చరర్స్ ప్రతి ఏటా వరల్డ్ మిఠాయి ఈ షో ఏర్పాటు చేస్తుంటుందన్నారు. మిఠాయి రంగంలో సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు చేసిన కృషికి ఈ అవార్డు లభించిందన్నారు.


అవార్డుఅందుకుంటున్నమల్లిబాబు దంపతులు

రైతులంతా ఇ-పంట నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

రైతులు అందరూ జనవరి నెలాఖరులోగా ఇ-పంట రైతు భరోసా కేంద్రాల వద్ద నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శనివారం అమలాపురం రూరల్ మండలం కామనగరువు-2 రైతు భరోసా కేంద్రం పరిధిలోని వరి పొలాలను ఆయన సందర్శించారు. దాళ్వా వరి నాట్లు జరుగుతున్న పొలాలలో వ్యవసాయ కూలీలతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన వేసిన పంట రకం,కాల పరిమితి, దిగుబడి వివరాలను అక్కడ రైతులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఇ క్రాప్ బుకింగ్ ప్రక్రియ గురించి గ్రామ వ్యవసాయ సహాయకులు కలెక్టరు కి వివరించారు. కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి కె.నాగేశ్వరరావు, అమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంఎ షంషీ, మండల వ్యవసాయ అధికారి కె.ధర్మ ప్రసాద్, సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్ర శేఖర్, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కర రావు, ఎంపిటిసి సభ్యుడు మెండు గంగా భవాని, సెక్రటరీ రాజా, డిటి, ఎఇఒ ప్రేమ కుమార్, విఆర్ఒలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


వరి నాట్లు వేస్తున్న జిల్లా కలెక్టర్ శుక్లా

వచ్చే నెల 15వ తేదీకి వరి నాట్లు పూర్తిచేయాలి

అల్లవరం(అల్లవరం) అల్లవరం మండలంలోని గూడాల గ్రామంలో జరుగుతున్న ఇ పంట నమోదును జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.రాజశేఖర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడాల గ్రామంలో 250 ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయన్నారు. జనవరి 15వ తేదీ లోపు వరి నాట్లు పూర్తి చేయాలని రైతులను కోరారు. ఇ పంట నమోదు ప్రక్రియను జనవరి 25వ తేదీ లోపు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ అల్లవరం మండలంలో ఇప్పటివరకు 450 ఎకరాలలో వరి నాట్లు పూర్తి అయ్యాయన్నారు. పిప్పియా, గుర్రపు డెక్క కలుపుల నివారణకు 2,4డి సోడియం సాల్ట్ ఎకరాకు అరకేజీ చొప్పున వరి నాటిన తరువాత 20 రోజులకు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సిహెచ్.రంజిత్, రైతులు, ఎం. సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.


భైరవలంక గ్రామస్తులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ నాయకులు

ఒఎన్‌జిసి నిధులు కేటాయించాలని డిమాండ్

భైరవలంక గ్రామంలో పర్యటించిన సిపిఎం జిల్లా కమిటీ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గోగులంక గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భైరవలంక దళిత గ్రామ అభివృద్ధికి ఒఎన్‌జిసి నిధులు కేటాయించాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ బృందం శనివారం ఆ గ్రామాన్ని సందర్శించారు.

ప్రతి కుటుంబానికీ రూ.5లక్షలు ఇవ్వాలి

గ్రామస్తులు మాట్లాడుతూ దళిత గ్రామాలకు అతి సమీపాన ఒఎన్‌జిసి గ్యాస్ పైప్ లైన్ వెళుతుందని ఈ పైపులైన్ నిర్మాణం వల్ల ప్రమాదాలు బారిన పడి ఎక్కడ మా కుటుంబాలు నాశనం అవుతాయో అని భయాందోళనకు గురవుతున్నామని సిపిఎం బృందం వద్ద వాపోయారు. మా గ్రామ అభివృద్ధికి ఒఎన్‌జిసి నిధులు కేటాయించి, మా గ్రామంలో 150 కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. మా గ్రామంలో వాటర్ ట్యాంక్, ఆర్వో ప్లాంట్, రోడ్లు ఇంటింటికి కుళాయిలు నిర్మాణం చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటీ హాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఔ

పటిష్టమైన భద్రతతో పైప్‌లైన్ నిర్మించాలి

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భైరవలంక గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలన్నారు. నగరం లాంటి ఘటన పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతతో పైపులైనుల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని, ఒఎన్‌జిసి అధికారులను డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో వివిధ దశలలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కలెక్టర్, ఒఎన్‌జిసి ఉన్నతాధికారుల దష్టికి ఈ సమస్యలు తీసుకెళ్లి పరిష్కారాన్ని కషి చేస్తామన్నారు. ఒఎన్‌జిసి అధికారులు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, ముమ్మిడివరం మండలం సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య, ఎం.సుబ్బారావు, గ్రామస్తులు కూరా ఏడు కొండలు, తిరి కోటి బుల్లియ్య, జాను ప్రసాద్, మురళీ కష్ణ, మాదే టి.శ్రీను, ములపర్తి బుజ్జి, నూక రాజు, నూకమ్మ, ఉండ్రు నాగమణి, చీకురు మిల్లి మూలాస్వామి, మాదే టి.లక్ష్మి, ఉండ్రు సాయి బాబు, జగడం గోవమ్మ, లోవ రాజు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - అమలాపురం

కోడిపందేలు నిర్వహించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడంతో పాటు రూ.ఐదు లక్షల పూచికత్తు తీసుకుంటున్నట్లు ఏలూరు రేంజ్ డిఐజి పాల్ రాజు తెలిపారు. అమలాపురం లోని జిల్లా ఎస్‌పి కార్యాలయాన్ని, పట్టణ పోలీస్ స్టేషన్‌ని ఆయన శనివారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన అమలాపురంలో పలు పోలీస్ స్టేషన్లలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం ప్రమాదాల నివారణకు, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడానికి, కుటుంబ కలహాలను నిరోధించే విధంగా చర్యలు చేపట్టే దిశగా సిబ్బందికి సూచనలు జారీ చేశామన్నారు. ఆయన వెంట జిల్లా ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్‌పి లతా మాధురి పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ డిఐజి పాల్‌రాజ్

బెండమూర్లంకలో వాటర్ ట్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం బెండమూర్లంక లో సిఎస్ఆర్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్‌ని ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్‌తో కలసి శనివారము ప్రారంభించారు.కార్యక్రమంలో బెండమూర్లంక సర్పంచ్ బర్రె సీతామాలక్ష్మి, ఎంపిపి యిళ్ల శేషగిరిరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపిపి వడ్డి గంగ, ముత్యాల రామకష్ణ, కోమరిగిరిపట్నం సర్పంచ్ రాకపు విజయలక్ష్మి, తుమ్మలపల్లి ఎంపిటిసి సభ్యురాలు పులుసుగంటి రాజేశ్వరి,కార్యదర్శి చిక్కం శ్రీనివాస్, పల్లి జేమ్స్, బర్రె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


వాటర్ ట్యాంక్ ప్రారంభిస్తున్న ఎంపీ, మంత్రి

ప్రమాదకరంగా ఏటిగట్టు రహదారి మార్జిన్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం నుంచి కోరుమిల్లి వెళ్లే ఏటిగట్టు రహదారి మార్జిన్ కోతకు గురై ప్రమాదకరంగా మారింది. కపిలేశ్వరపురం దోర్లమ్మ తల్లి ఆలయ సమీపంలో రోడ్డు మార్జిన్ కోతకు గురికావడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు . ఈ రహదారి మీదుగా ప్రతినిత్యం లారీలు, ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర తదితర వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డు మార్జిన్ దిగబడిపోయింది. అదే ప్రాంతంలో పలుచోట్ల దిగబడి గోతులమయంగా మారింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని , భయాందోళనలు చెందుతున్నారు. అధి కారులు ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డు లు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.


కోతకు గురైన ఏటిగట్టు రహదారి మార్జిన్

కాలనీ రోడ్డు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి -మండపేట

చిన్న ద్వారపూడిలో వాటర్ ట్యాంక్ చెంతనే ఉన్న కాలనీ రోడ్డు నిర్మించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. కొన్ని ఏళ్లుగా ఈ రోడ్డును అభివద్ధి చేయకపోవడం, మురుగునీరు పోయేందుకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ ప్రజలు చెబుతున్నారు. మురుగునీరు పోయే మార్గం లేకపోవడంతో వాడుకున్న మురుగునీరును ఎత్తి పారబోసుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డు, డ్రైన్ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.


అభివృద్ధికి నోచుకోని చిన ద్వారపూడిలోని కాలనీ రోడ్డు


నాగిరెడ్డి చిత్రం పటం వద్ద పలువురి నివాళి

నాగిరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ నాటక పరిషత్తు వ్యవస్థాపకులు నాగిరెడ్డి సత్యనారాయణ 4వ వర్ధంతి ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసి వంద మందికి పరీక్షలు నిర్వహించారు. నాటక కళాపరిష అధ్యక్షులు హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు, పరిషత్ సెక్రటరీ సినీ నటి వై.సరోజ ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ నాగిరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మండపేట సూర్య ప్రాథమిక కంటి ఆసపత్రి అధినేత డాక్టర్ డి. కోటేశ్వరరావు కంటి పరీక్షలు నిర్వహించారు. 45 మందికి కళ్లజోళ్లు, నలుగురికి ఉచితంగా ఆపరేషన్లకు ఏర్పాట్లు చేశారు. డప్పు కళాకారులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ నాటక కళా పరిషత్ కోశాధికారి వై.రాంబాబు, దొంతంశెట్టి సత్య ప్రకాష్. బొల్లం సత్తిరాజు, సెక్రటరీ భాస్కర లక్ష్మి, సూర్యకుమారి, పంచాయతీ, సచివాలయం, అంగన్‌వాడీ, రెవెన్యూ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాజోలు

సఖినేటిపల్లి లూథరన్ హైస్కూల్లో 1998-99 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తమ తోటి స్నేహితులైన తాడి సరీన, తెన్నేటి రాజబాబు, కుసుమ మేరీసుగుణలకు అనారోగ్యం బాధపడు తున్నాయరు. వీరికి చికిత్స నిమిత్తం ఒక్కొక్కరికి రూ.23 వేలు చొప్పున మొత్తం రూ.69 వేలు ఆర్థిక సాయం అందించారు.గల్ఫ్‌లో వున్న జిళ్ళెళ్ళ శేఖర్ చొరవతో వీరంతా ఒక వాట్సాప్ లో గ్రూపుగా ఏర్పడి అక్కడు మరికొంతమంది స్నేహితులతో కలసి ఈ మొత్తం ధనాన్ని సమకూర్చారు. పూర్వ ఉపాధ్యాయులు జి.రమేష్ బాబు, కె.జాన్ మోసెస్, జి.విజయరత్నం చేతులు మీదుగా వారికి అందజేశారు. కార్యక్రమంలో డి.ఆనంద్, జి.భాస్కర్, జి.శుభాకర్, పి.అనిల్, ఇ.చంద్రశేఖర్, డి.సునీత, జి.లలిత, ఎన్.రత్నకుమారి పాల్గొన్నారు.


సఖినేటిపలిల్ల సాయం అందజేస్తున్న దృశ్యం


వన్నెచింతలపూడిలో సాయం అందజేస్తున్న బేబీ మీనాక్షి

కిడ్నీ బాధితునికి రూ.50వేల సాయం

అమలాపురం రూరల్ వన్నె చింతలపూడికి చెందిన రెండేళ్ల వయస్సు గల మోరంపూడి గౌతమ్ కృష్ణ కి మీనాక్షి ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, మంత్రి పినిపే విశ్వరూప్ సతీమణి బేబీ మీనాక్షి శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. కిడ్నీ, లివర్ వ్యాధితో బాధపడ్తున్న గౌతమ్ కృష్ణ కి క్యాన్సర్ వ్యాధి సోకడంతో ఈ విషయం తెలుసుకుని చలించిపోయిన బేబీ మీనాక్షి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50వేలు సాయం ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లినాని, కరాటం ప్రవీణ్, వైసిపి నాయకులు తిరుకోటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు వివిధ విభాగాల్లో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వివరాలు ఇవి..

ఆలమూరు మండల కేంద్రానికి చెందిన ఇంటర్ విద్యార్థి తాతపూడి కిరణ్ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జనవరిలో న్యూఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి కుడో, తైక్వాండో పోటీల్లో విద్యార్థి పాల్గొంటాడు. పారిశ్రామికవేత్త, శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం విద్యార్థి కిరణ్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఆర్థికంగా వెనకబడి ఉన్న కిరణ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కిరణ్ తల్లి దండ్రులు పాపారావుకి కతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, కార్యదర్శి కె.సంజీవరెడ్డి, గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు, కోచ్ టి.వెంకటలక్ష్మి, నాగేశ్వరరావు, సిబ్బంది, తదితరులు అభినందించారు.

అమలాపురం స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి దువ్వాడలో జరిగిన ఎంపికలో అమలాపురం ఎఎస్ఎన్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని కె.లావణ్య (ఎంపిసి ద్వితీయ సంవత్సరం) త్రోబాల్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైంది.ˇకళాశాలల విభాగంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలకు కోడూరులో జరిగిన ఎంపికలో వి. తన్మయ భార్గవి (ఎంపిసి ద్వితీయ సంవత్సరం) 'తైక్వాండో' రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ ట్రైనర్ జి. అరుణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను కరస్పాండెంట్, సంయుక్త కార్యదర్శి యేడిద నలినికుమార్, గవర్నర్ బాడీ మెంబర్ యేడిద సుబ్రమణ్యం అభినందించారు.


ఆలమూరులో విద్యార్థి కిరణ్ ను అభినందిస్తున్న పాపారావు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ..

ఉప్పలగుప్తం రాష్ట్రస్థాయి వాలీబాల్ సబ్‌జూనియర్ పోటీలకు గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పాలకొల్లు ఉషారాణి, ఓలేటి సత్యవేణి ఎంపికైనట్లు పీడీ గొలకోటి ఫణీంద్ర కుమార్ శనివారం తెలిపారు. విశాఖలో జరిగే పోటీల్లో విద్యార్థినులు ఆడుతున్నట్లు తెలిపారు. వీరిని పిఎంసి ఛైర్మన్ దోనిపాటి రమా వెంకటరమణ, హెచ్ఎం లంక రాణి తదితరులు అభినందించారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్ఎల్ఎ చిట్టి బాబు

రూ.12 కోట్లతో అప్పనపల్లి రోడ్డు ఆధునికీకరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లిలో రూ.12 కోట్ల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణపనులకు శనివారం పి.గన్నవరం ఎమ్ఎల్ఎ కె.చిట్టి బాబు శంకుస్థాపన చేశారు. రూ.8కోట్లతో 3 కి.మీ సిసి రోడ్డు, రూ.4కోట్లతో పాటిరేవులో కాజ్‌వే వద్ద సిసి రోడ్డు నిర్మించనున్నారు. కార్యక్రమములో పి.చిన్న, జి. వెంకటేశ్వర రావు, కాంకి పాటి వెంకటేశ్వర రావు, జి.కృష్ణ మూర్తిలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

అర్హులందరికీ న్యాయం

ప్రజాశక్తి- మండపేట

అర్హులైన పెన్షన్ దారులందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు రెడ్డి రాజాబాబులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం పట్టణంలో ఆస్తి విలువ కట్టి పెన్షన్లు తొలగించేస్తుందన్న అలజడి నేపథ్యంలో ఈ విషయాన్ని కార్యకర్తలు తన దష్టికి తెచ్చారన్నారు. ఈ విషయంపై లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందొద్దని కొంత మంది లబ్ధిదారులకు పింఛన్లు రద్దు అయినట్టు నోటీసులు అందుతున్నాయన్నారు. కలెక్టర్, అమరావతి కార్యదర్శులతో సమీక్షించడం జరిగిందన్నారు. నోటీసులు అందుకున్న వారంతా 15 రోజుల్లోపు పెన్షన్లు తొలగించేందుకు కారణం ఏమిటో తెలుసుకుని వాటి ఆధారాలను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మలసాని సీతామహాలక్ష్మి, మొండి భవాని, చిట్టూరి సతీష్, గ్రంధి శ్రీనివాస్, వైసీపీ నాయకులు ముమ్మిడివరపు బాపిరాజు, సాధనాల శివ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'




మొక్కలు నాటిన బండారులంక సర్పంచ్ సునీత

పుట్టిన రోజుకు మొక్కను నాటాలి

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

ప్రతి పుట్టినరోజుకు ఒక మొక్కను నాటాలని బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు పేర్కొన్నారు. శనివారం స్థానిక కృష్ణవేణి బాపూజీ పాఠశాల్లో క్రిస్మస్ సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ మీరు మీ ప్రతి పుట్టినరోజుకు ఒక మొక్కను నాటితే అది మనలనే కాకుండా వెయ్యి మంది ప్రాణాలను రక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, వినోద్, గోపాలకష్ణ, నాగేశ్వరరావు, మూర్తి, శ్యామ్, హెచ్ఎం సోమయాజులు, ప్రిన్సిపల్ మణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో సమన్యాయం

ప్రజాశక్తి -మండపేట

వైసిపి ప్రభుత్వంలో కుల, మత, ప్రాంతం భేదం లేకుండా సంక్షేమ పథకాల ద్వారా సమన్యాయం జరుగుతోందనివైసీపీ కౌన్సిలర్లు మందపల్లి రవి కుమార్, పిల్లి శ్రీనివాస్, వైసిపి టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజులు అన్నారు. శనివారం స్థానిక విజయలక్ష్మి నగర్ లోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ గత ప్రభుత్వంలో పూర్తయితే ఎందుచేత అప్పుడే క్రైస్తవులకు న్యాయం చేయలేక పోయారన్నారు. రాజకీయ లబ్ధి కోసమే క్రైస్తవులను వాడుకుంటున్నారని ఆరోపించారు. 2019 ఎన్నికలను దష్టిలో ఉంచుకుని అసంపూర్తిగా నిర్మించిన టిడ్కో గహాలను ప్రారంభించారన్నారు. సమావేశంలో సన్మాల ధనరాజ్, పొలమాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల శనివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మండపేట తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు శనివారం నిర్వహించారు. ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మి నారాయణ, రీజనల్ ఇన్చార్జ్ నరేష్, వైస్ ప్రిన్సిపల్ రాము, ఇన్చార్జ్ టి.ఉమామణి, డీన్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంఘమేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఇఒనాయుడు రామచంద్రరావు మాట్లాడుతూ అన్ని మతాలను, వాటి సంప్రదాయాలను గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతా క్లాస్ వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్థానిక ఆలమూరు రోడ్డులోనో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ యినపకోళ్ళ గణేష్ చౌదరి, ప్రిన్సిపాల్ బాబి, స్కూల్ ఇంచార్జ్ శివ ప్రసాద్‌లు ప్రసంగించారు. అనంతరం వివిధ పోటల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.



శ్రీ చైతన్యలో క్రిస్మస్ వేడుకలు


విజ్ఞాన్ లో క్రిస్మస్ వేడుకలు

గళ్లా రాముకు సత్కారం

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

ఎపి భవన ఇతర రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు, కార్మిక నాయకుడు గళ్ళా రాముని శనివారం గొల్లవిల్లిలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్మిక సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పేరాబత్తుల శ్రీనివాసరావు, వీరవల్లి చినబాబు, గనిశెట్టి సద్గురురావు, సూదా రమా వెంకటేశ్వరరావు, దొంగ పోతన్న, పలివెల రామప్రసాద్ తదితరులు రాముకు దుశ్శాలువాలు కప్పి పూలమాలల అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పరమట అరుణ్ కుమార్, శీలం నాగబాబు, మేడి శెట్టి శ్రీనివాసరావు, నక్కా రమేష్, కొంకి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.


రాముని సత్కరిస్తున్న కార్మిక నాయకులు

అంగన్‌వాడీలు, ఆయాల పోస్టుల భర్తీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట రూరల్ ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఒక అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు, 15 హెల్పర్ పోస్టులకు ఈనెల 31వ తేదీ లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సామర్లకోట రూరల్ సిడిపిఒ టిడిఆర్ పద్మావతి తెలిపారు. రూరల్ ప్రాజెక్టు పరిధిలో నవర, చంద్రంపాలెం, వేట్లపాలెం, ఇంద్రపాలెం, నేమాం, పండూరు, తిమ్మాపురం, జిమామిడాడ, పెదపూడి, పైన, కుమారప్రియం, వలసపాకల ప్రాంతాల్లో అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 31వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. చంద్రంపాలెం, ఇంద్రపాలెం, పెదపూడి గ్రామాల్లో రెండేసి పోస్టులు మిగిలిన గ్రామాల్లో ఒకటి చొప్పున హెల్పర్ పోస్టు ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలిపారు. తిమ్మాపురంలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.



ఇళ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు గృహనిర్మాణాలు వేగవంతంగా చేపట్టేలని సామర్లకోట ఇన్‌ఛార్జి ఎంపిడిఒ విప్పర్తి వీరసాయిబాబు ఆదేశించారు. శనివారం జి.మేడపాడులో జగనన్న కాలనీని ఎంపిడిఒ బృందం తనిఖీ చేశారు. తొలుత సచివాలయంలో హౌసింగ్ నిర్మాణాలపై సిబ్బందితో సమీక్షించారు. అనంతరం గృహ నిర్మాణాల తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఇంజినీర్ ఎం.వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోరంపూడి రంగా పాల్గొన్నారు.

వైసిపితోనే అభివృద్ధి సాధ్యం


ప్రజాశక్తి-రౌతులపూడి

ప్రజా సంక్షేమం. రాష్ట్రాభివృద్ధి వైసిపితోనే సాధ్యమని ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన రౌతులపూడి రెండో సచివాలయ పరిధిలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన నివాస స్థలాల పత్రాలను జెడ్‌పిటిసి జడ్పిటిసి గొల్ల లక్ష్మణ మూర్తి, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, వైస్ ఎంపిపిలు సూరెడ్డి తిరుమల రాయలు, వాసిరెడ్డి మంగ లక్ష్మి భాస్కర్ బాబు, వైసిపి మండల అధ్యక్షులు శ్రీను, సర్పంచ్ అర్జమ్మ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థి కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో 87-88 పూర్వ విద్యార్థుల బ్యాచ్‌లో ఇటీవల విద్యుదాఘాతంతో మరణించిన మందారపు సుబ్రహ్మణ్యం కుటుంబానికి డైమండ్ గ్రూపు మిత్రులు రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సామర్లకోటలోని సుబ్రహ్మణ్యం కుమార్తెకు శనివారం నగదు అందించారు. ఈ కార్యక్రమంలో డైమండ్ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

పథకాలతో అన్ని వర్గాలకూ మేలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

వైసిపి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. శనివారం టి.కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ సెంటర్ నుండి ఉద్దిశవారిమెరక 6వ రోజు గడప..గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సి ఎం జగన్ రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోరుకొండ సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకట పతిరాజు, మండల బిసి సెల్ అధ్యక్షులు దొమ్మేటి దుర్గాప్రసాద్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు మోర్త చిన్నా, లీగల్ సెల్ మండల అధ్యక్షులు రేవు యజ్ఞశ్రీ, సొసైటీ అధ్యక్షులు వడ్డి సత్యనారాయణ, సర్పంచ్ పండు నళిని, ఎంపిటిసి సభ్యురాలు సుమలత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మామిడికుదురులో శనివారం గడప.. గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమంలో రాజోలు ఎమ్ఎల్ఎ రాపాక వరప్రసాద్ పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడతు అర్హులందరికీ పథకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో కె.ఆదిత్య, ఎమ్‌పిటిసి సభ్యులు వి.తులసిరామ్ తది తరులు పాల్గొన్నారు.



గడప..గడపకూ కార్యక్రమంలో ఎంఎల్ఎ

విద్యార్థులకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్ విప్లవాత్మక చర్యలు చేపడుతున్నారని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ కొనియాడారు. చెముడులంక ఎస్‌టిఎస్ఎన్ఎం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుంకర శ్రీనివాస్ తో కలసి ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ పర్సన్ అడబాల వీర్రాజు, వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, వార్డు సభ్యులు, హెచ్ఎం ఏడిద నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, నాయకులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన దృశ్యం

కమ్యూనిటీ హాల్ ప్రారంభించాలని రిలే దీక్ష

ప్రజాశక్తి- మండపేట


పట్టణంలోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించాలని పలువురు క్రైస్తవులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో క్రైస్తవుల కోసం నియోజకవర్గంలో కపిలేశ్వరపురం, రాయవరం, మండపేట మండలాలతో పాటు మండపేట పట్టణంలోను రూ.2 కోట్లతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఈ నాలుగు చోట్ల కమ్యూనిటీ భవనాలు నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. 2019 ఎన్నికలు రావడంతో వాటిని ప్రారంభించలేదన్నారు. పట్టణంలో రూ.కోటి తో నిర్మించిన భవనాన్ని వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నరేళ్ళ గడిచినా నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయంపై తాను సెప్టెంబర్, డిసెంబర్ నెలలో జిల్లా కలెక్టర్ కు సమస్యను వివరించిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

ఇల్లే లేని వ్యక్తికి 8 కరెంటు మీటర్లని నోటీసు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జనవరి-2023 నుంచి పింఛను సొమ్మును పెంచడం మాటేమోగాని ప్రస్తుతం ఉన్న పింఛన్లను పలు రకాల కారణాలతో నిలుపుదల చేస్తున్నట్లు లబ్ధిదారులకు వార్డు, గ్రామ వాలంటీర్లు నోటీసులు అందచేస్తున్నారు. దీంతో లబ్ధిదారులకు పలు విచిత్రమైన అంక్షలతో జారీ చేస్తున్న నోటీసులు చూసి షాకుల మీద షాకులకు లోనవుతున్నారు. విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటిందని, మీ పేరుకు 1000 చదరపు అడుగుల ఇల్లు ఉందని, పలు ఆస్తి పన్నుల అసెస్‌మెంట్లు చెల్లిస్తున్నారని 15 రోజుల్లోగా వివరణ ఇవ్వకపోతే మీ ఫించన్ శాశ్వతంగా రద్దు అవుతుందని నోటీసుల్లో హెచ్చరి స్తున్నారు. దీంతో ఫించనుదారులు లబోదిబోమంటున్నారు. స్థానిక మున్సిపాల్టీలో డి.సత్య నారాయణ అనే పింఛను దారునికి ఏకంగా 8 విద్యుత్ సర్వీసులు ఉన్నాయని, నెంబర్లతో సహా నోటీసు ఇచ్చి 300 యూనిట్ల విద్యుత్ వినియోగం దాటిందని, తాత్కాలికంగా పింఛను ఆపామని, 15 రోజుల్లో వివరణ ఇవ్వకుండా పింఛను రద్దవుతుందని మున్సిపల్ కమిషనర్ నోటీసు ఇచ్చారు. తనకు సొంతిల్లు లేదని, తాను అద్దె ఇంటిలో ఉంటున్నానని సత్యనారాయణ ఆవాక్కయ్యారు. సచివాలయానికి వెళితే 8 సర్వీసులకు మీ ఆధార్ నెంబర్ పొరపాటున సీడింగ్ అయ్యిందని, ఒక్కో మీటరు నెంబరును డిలీట్ చేయించుకుకు సచివాలయంలో రూ.35 చొప్పున చెల్లించాలని, చెల్లించాక సదరు రసీదును విద్యుత్‌కార్యాలయంలో చూపించాలని చెప్పారన్నారు. స్వంత ఇల్లు లేకపోయినా 8 కరెంటు సర్వీసులు ఉన్నాయని నోటీసు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నిస్తున్నారు.



జారీ చేసిన నోటీసు

ప్రజలకు తాగునీరు అందించాలి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మండల ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించాలని పిఠాపురం మాజీ ఎంఎల్ఎ, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ఎన్.వర్మ కోరారు. శనివారం మండలంలోని కొమరగిరి, కుతుకుడు మిల్లి పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న కలవల దొడ్డి, పెద్ద కడవలదొడ్డి తదితర గ్రామాల్లో పర్యటించారు. సమస్యలపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. గ్రామస్తులు పలు సమస్యలను వర్మకు తెలిపారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ కొమరిగిరి, కుతుకుడుమిల్లి పంచాయితీల్లో వెంకటరాయపురం, చిన్నకలవలదొడ్డి, పెద్ద కలవలదొడ్డిలో తాగునీరు సమస్య విపరీతంగా పెరిగిందని. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.30 కోట్లతో జలసిరి పథకం ద్వారా నిధులు కేటాయించి, పిఠాపురంలో లోకేష్‌తో శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. నియోజకవర్గం మొత్తం ప్రతి ఇంటికి కుళాయి ఉండేలా అప్పటి టిడిపి ప్రభుత్వంలోనే చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. తక్షణమే ఇంటింటికీ తాగునీటి కుళాయిలు వేయాలని, ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, బత్తుల చైతన్య రాజేష్, రాయుడు శ్రీరాములు, కుక్కల రామకృష్ణ, ఎంపిటిసి సన్నిబాబు, వీరబాబు, రాంబాబు, చిరంజీవి, సత్తిబాబు పాల్గొన్నారు.



ఖాళీ బిందెలను చూపుతున్న ఎంఎల్ఎ వర్మ



సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

8న సీపోర్ట్ ఆధ్వర్యంలో మారథాన్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జనవరి 8న కాకినాడ సీపోర్ట్ మారథాన్ 5వ ఎడిషన్ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని కాకినాడ రన్నర్స్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సుధా కేశవరాజు కోరారు. కాకినాడ రన్నర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం జిఆర్టి గ్రాండ్ హోటల్లో విలేకరుల సమావేశంలో మారథాన్ గురించి వివరించారు. సుమారు ఐదేళ్ల నుంచి ఈ మారథాన్ నిర్వహిస్తున్నామని, ఈ మారథాన్‌లో శిశ, బాల్య క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆధునిక కాలంలో యాంత్రికంగా సాగే జీవితాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు పరుగు చాలా ముఖ్యమని సుధ తెలిపారు. కాకినాడ సీపోర్ట్ సిఒఒ ఎం.మురళీధర్ మాట్లాడుతూ కాకినాడలో 8న కాకినాడ ఎన్టీఆర్ బీచ్ పార్క్ వద్ద నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ వైడి రామారావు, నేచురల్ శ్రీనివాస్, జిఆర్‌టి జిఎం రాజేష్ అల్లూరి, డాక్టర్ రామకృష్ణ, స్పాన్సర్లు తదితరులు పాల్గొన్నారు. కోవిడ్ నిబంధనలు పాటించాలని వారు సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన నాలుగు రకాల టీ షర్టులను ఆవిష్కరించారు.

బాధిత కుటుంబాలకు బాసట

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

పలువురికి ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ శనివారం సాయం అందజేశారు. కోనపాపపేటకు చెందిన పక్షవాతంతో బాధపడుతున్న వాసిపల్లి శ్రీను ఇటీవల మృతి చెందిన ఎజ్జల బంగారి కుటుంబ సభ్యులకు పరామర్శించి రెండు బియ్యం బస్తాలు, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తనకు తెలియపరచాలని ఆయన సూచించారు. ఆయన వెంట కారే మారయ్య, ఎర్రంపల్లి దేవుడు, ఉమ్మడి అప్పారావు, తిత్తి ధనరాజు, చిన్న తదితరులు ఉన్నారు.

బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షునిగా రవిబాబు

ప్రజాశక్తి -రౌతులపూడి

సీమాంధ్ర బిసి సంక్షేమం ప్రత్తిపాడు నియోజకవర్గ గౌరవాధ్యక్షునిగా రౌతులపూడి గ్రామానికి చెందిన కొక్కె రవిబాబు నియమితులయ్యారు. సీమాంధ్ర బిసి సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు రవిబాబు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ తరలింపుపై హర్షం

ప్రజాశక్తి-పెద్దాపురం

ప్రత్తిపాడు మండలం పోతులూరు ఎంపియుపి పాఠశాలలో భయాందోళన గురి చేస్తున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిఇ రత్నాలరావు, ఎడిఇ రాజశేఖర్, ఎఇ సుబ్రమణ్యం సిబ్బందితో వచ్చి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే ప్రాంతానికి తరలించి గ్రామస్తుల మన్ననలను పొందారు.

కోటనందూరులో గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి-కోటనందూరు

కోటనందూరు ప్రజా వైద్యశాలలో శనివారం డాక్టర్ వై.వి.రావు, విజయవాడ ఆషా కార్డియాక్ హాస్పిటల్ వైద్య బృందం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపిపి ఎల్.శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. కోటనందూరు, నాతవరం, తుని మండలాలకు చెందిన 80 మందికి ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రామ్ నాయుడు, వైస్ ఎంపిపి కె.రమణమ్మ కృష్ణ, సర్పంచ్ జి.శివలక్ష్మీ దొరబాబు, విద్యా కమిటీ చైర్మన్ ఉల్లూరి శ్రీను పాల్గొన్నారు.



కార్మికులకు దుస్తులు అందజేస్తున్న వీరమణి, ప్రసాద్

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి -మండపేట

ఇప్పనపాడు గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్, దుస్తులను గ్రామ సర్పంచ్ కుంచే వీరమణి, ఉప సర్పంచ్ కుంచె దుర్గాప్రసాద్ లు శనివారం పంపిణీ చేశారు. ఈవారు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివారు. చెత్తను కార్మికులకు అందించడంలో గ్రామ ప్రజలు సహకరించాలని వారు కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారావు, జూనియర్ అసిస్టెంట్ పద్మ, శానిటరీ సూపర్‌వైజర్ మగ్గం రాంబాబు, పారిశుధ్య కార్మికులు అనంతారపు రాజు, ఇంజె యాకోబు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

మహిళలకు ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనిమడికిలో సర్పంచ్ ఉండ్రాజవు లక్ష్మి మౌనిక అన్నారు. వైఎస్ఆర్ క్రాంతి పథం మహిళా సాధికార సంస్థకు చెందిన ఆలమూరు ఎపిఎం ఎం.ధనరాజు ఆదేశాల మేరకు స్థానిక విఎఒల ఆధ్వర్యంలో మడికిలో సర్పంచ్‌కు శనివారం రుణమాఫీ అర్హత జాబితాను అందజేసి నోటీస్ బోర్డ్ నందు ప్రదర్శించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ జాబితాను పరిశీలించుకుని అర్హత గల వారికి ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయాలని స్థానిక విఎఒలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో యానిమేటర్లు సిహెచ్.హర్షవర్ధని, కె.సత్యవేణి, సిహెచ్.దుర్గాదేవి, ఎం.గన్నమ్మ, సిహెచ్.లక్ష్మీపార్వతి, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

చెముడులంకలో కంటి వైద్య సేవలు

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక శ్రీకష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో హుస్సేన్ ఐ హాస్పిటల్ రావులపాలెం వారు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. అలాగే రాజమహేంద్రవరం డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ద్వారా రూ. 1200 విలువచేసే లేజర్ చెకింగ్ను ఉచితంగా చేస్తారన్నారు. అందులో చికిత్స అవసరం అయిన వారికి సబ్సిడీ ద్వారా లేజర్ ఆపరేషన్ చేస్తారన్నారు. ఈ సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ తమ్మన, డాక్టర్ నాజ్మీన్, హాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యు.రేణుక, వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, దొండపాటి చంటి, అడబాల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో అన్న సమారాధన

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఓడల రేవు ఆంజనేయస్వామి ఆలయం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం భారీ అన్న సమాధాన జరిగింది. స్వామి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ భారీ అన్న సమారాధనకు ప్రజలు తరలివచ్చారు.

గెయిల్ ఇండియా ఆధ్వర్యంలో బుర్రకథ

ప్రజాశక్తి - ఆలమూరు

కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్లో గెయిల్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం బుర్రకథ ప్రదర్శన ఇందులో భాగంగా బుర్రకథ నిర్వాహకులు గొర్రెల రాము, కృష్ణ సోదరులు మహాభారతంలో ఉత్తర కళ్యాణం ఘట్టాన్ని వివరించారు. అలాగే గేల్ ఏర్పాటు చేసిన సహజవాయువు పైప్‌లైన్లు వాటి రక్షణకు అమర్చిన వాల్వులు, వివిధ యంత్రాలు, హెచ్చరిక బోర్డులు, చిహ్నాలను సూచించే స్తంభాలు వంటి వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఇందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సామాజిక సేవలు వినోదాత్మకంగా, విజ్ఞానంగా వారు బుర్రకథ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, ఇంచార్జ్ హెచ్ఎం రాజు, ఉపాధ్యాయులు ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

బోడసకుర్రులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం బోడసకుర్రులో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం జక్కా కామేష్ అనే వ్యక్తికి చెందిన కిరాణా దుకాణం వెనక గోడౌన్లో ఒకసారిగా మంటలు వ్యాపించాయి. వెంటనే పోలీసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ప్రమాదంలతో కిరాణా షాప్‌కు సంబంధించి నిల్వ ఉంచిన మిరప బస్తాలు, డొక్క తాళ్ళు ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. అగ్ని మాపక సిబ్బంది.వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెండు నెలల క్రితం ప్రస్తుత దుకాణ యజమానికి చెందిన గొడౌన్లో అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచాను పోలీసులు సీజ్ చేశారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - మండపేట

ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిష్కరించడంలో చర్యలు చేపట్టాలని, స్పందన రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గుడ్ గవర్నెన్స్ పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే స్పందన కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొనాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి విఎన్.ప్రసాద్, మండలంలోని సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **ఆలమూరు** మండల పరిషత్ కార్యాలయంలో గుడ్ గవర్నెన్స్ పై కార్యదర్శులకు ఎఎన్ఎం లకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఇఒ డి.మురళి సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.సుమలత, మండల పరిషత్ ఎఒ వి.రామ స్వరూప్ లు మాట్లాడుతూ వత్తిలో ప్రణాళికలు రూపొందించుకుని ఖచ్చితంగా పాటించుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ నిజమైన లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని వారి అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో ఎపిఎం ధనరాజు, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, పెద్దపళ్ల పిహెచ్‌సి వైద్యులు పి.భవాని శంకర్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

జనసేనతోనే రైతుల సంక్షేమం : పితాని

ప్రజాశక్తి - తాళ్లరేవు

జనసేనతోనే రైతు సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పితాని బాలకృష్ణ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జార్జిపేటలో ఆ పార్టీ మండల అధ్యక్షులు అత్తిలి బాబూరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏ అధికారం లేకపోయినా రాష్ట్రంలోని కౌలు రైతులకు రూ.30 కోట్ల కష్టార్జితాన్ని ఇచ్చిన మహా నేత పవన్ కళ్యాణ్ అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నడూ చూడని విధంగా రైతు కష్టాలు పడుతున్నాడన్నారు. రైతు పక్షపాతిగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు అందరూ మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పితాని దృష్టికి తీసుకొచ్చారు. ఆ అంశాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక రైతులు గుత్తుల చిన్నయ్య, పిల్లి సత్యనారాయణ, కనకాల వెంకటేశ్వరరావు, చిట్టూరి మహేష్, శీలం కృష్ణమూర్తిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల జయలక్ష్మి, వీళ్ల వీర, టేకుమూడి త్రిమూర్తులు, రాయుడు గోవిందు, సలాది శ్రీనివాస్, కర్నీడి నాని, గెద్దాడ శ్రీనివాస్, వినుకొండ నాగేంద్ర, ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.



రైతులను సన్మానిస్తున్న జనసేననేత పితాని బాలకృష్ణ

CHANGE OF NAME

I Geddam Raju R/o. 34-15-90, Satyasri Road, Mandapeta - 533 308, Have changed my name to Geddam Jayaraju vide affidivit dated 23-03-2022 sworn before notary S.Adi narayanamurthy, Mandapeta

పాస్ పోర్టు పోయినది

నా పేరు బులుసు రవి శంకర్, తండ్రి అచ్చ సోమయ్యజులు, రాజమండ్రిలో జిరాక్సు తీసు కొనుటకు వెళుతున్న సమయంలో నా పాస్పోర్టు పోయినది. పాస్ పోర్టు K8906730, Date of Expiry 04-12-2022 నేను ఎంక్వయిరీ చెయ్యగా ఎవరికీ దొరకలేదు అని చెప్పారు. నా చేతి ప్లాస్టిక్ కవరులో ఉన్న పాస్పోర్టు పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

బులుసు రవి శంకర్, రాజానగరం.
సెల్: 9440592226

నేరాలు ఘోరాలు

ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

దౌర్జన్యం చేశారంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేశారు. ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు తెలిపిన వివ రాలివి.. అమలాపురం రూరల్ మండలం సమనస కు చెందిన లారీ ట్యాంకర్ డ్రైవర్ కాశి సత్యానందం శుక్రవారం రాత్రి ఎస్.యానాంలో ఆయిల్ అన్ లోడ్ చేసుకుని తిరిగి వస్తున్నాడు. అయితే చల్లపల్లి మెయిన్ రోడ్ లో అదే గ్రామానికి చెందిన దంగేటి నాగ బాబు రోడ్డుపై అడ్డుగా ఉండడంతో హారన్ వేశాడు. దీంతో ఆగ్రహించిన నాగబాబు సత్యానందంను లారీ క్యాబిన్ లో నుంచి కిందకు లాగడంతో గాయపడ్డాడు. సత్యా నందం అమలాపురంలో ఓ ప్రైవేటు ఆస్పత్రి లో చికిత్స పొందాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు నాగబాబుపై పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేశారు. సంఘటన జరిగిన అనంతరం చల్లపల్లి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో చేసే ప్రజలకు ఇబ్బందులు కలుగజేసిన 25 మంది ఆందోళనకారులపై కేసు నమోదైంది.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

ప్రజాశక్తి -గోపాలపురం

ఒక వ్యక్తి కోల్పోయిన ఉద్యోగం తిరిగి ఇప్పించేందుకు సహకరించడం లేదనే కోపంతో సహకరించని వ్యక్తిపై దాడికి పాల్పడిన సంఘటన గోపవరంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలివి.. బీమోలుకు చెందిన బి. నరసింహ రావు గోపవరం సమీపంలో ఉన్న ఓ బీరు ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసేవాడు. పలు కారణాలతో నరసింహ రావును కంపెనీ యాజమాన్యం విధుల నుంచి తప్పించింది. గోపవరానికి చెందిన ఎండపల్లి శ్రీనివాస్‌బీరు ఫ్యాక్టరీలో గుత్తే దారునిగా వ్యవహరిస్తున్నాడు. శ్రీని వాసును ఉద్యోగం కోల్పోయిన నరసింహ రావు తొలగించిన తన ఉద్యోగాన్ని మరల ఇప్పించా లంటూ పలుమార్లు అభ్యర్థిం చాడు. తనకు ఉద్యోగం ఇప్పించ లేదన్న కోపంతో శనివారం ఉదయం శ్రీనివాస్ ఇంటిలో కి చొరబడి అతని కంట్లో కారం చల్లి, పెట్రోల్‌ను శ్రీనివాస్ కారుపై పోసి నిప్పు పెట్టాడు. నరసింహరావు తనను తీవ్ర దుర్భాష లాడు తూ బెదిరించినట్లు బాధితుడు ఎండపల్లి శ్రీనివాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

కలప స్వాధీనం.. వాహనం సీజ్

ప్రజాశక్తి -గోపాలపురం

వాదాలకుంట సమీపంలో 550 వెదురు కర్రలతో బొలెరో వాహనంపై అక్రమంగా రవాణా చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాన్ని అదుపులోకి తీసుకొన్నట్లు ఫారెస్ట్ రేంజర్ సత్యనారాయణ తెలిపారు. కలప సుమారు రూ.56 వేల విలువ ఉంటుందని ఆయన తెలిపారు. సీజ్ చేసిన వాహనాన్ని, కలపను రాజమహేంద్రవరం ఫారెస్ట్ ఆఫీసుకు తరలించినటు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిహెచ్. శ్రీనివాసరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. కార్తీక్ ఉన్నారు.

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు : కాకినాడ
O.S. No. 30/2022
Between:
M/s. రవికృష్ణ కనస్ట్రక్షన్స్ మరియు డెవలపర్స్
రి.బై. మేనేజింగ్ పార్టనర్ పిల్లి కృష్ణ ...ప్లయింటిఫ్
మరియు
M/s. రుచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వగైరాలు ...ప్రతివాదులు
D_5 : కొండూరి లక్ష్మీప్రసన్న
W/o. మంచిరాజు శరత్
డో.నెం. 1-22-14/S-9, గాంధీనగర్,
శ్రీరామ్‌నగర్, కాకినాడ.
పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా **ది. 06-01-2023 సం॥ తేదీన** వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని ఎడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

IN THE COURT OF THE IV ADDL. DISTRICT AND SESSIONS JUDGE : KAKINADA
O.S. No. 329/2014
Between:
M.H.S. BALA CHANDAR REDDY ...Plaintiff
and
PATRI VASUMATHI AND OTHERS
R16 : MALLIDI HYMAVATHI,
W/o. (Late) Ammireddy,
Age 54 Years, Housewife,
Near D.No. 4-101, Seethanagaram,
Kovvuru Road, Kakinada.
R17 : MALLIDI VENKATA REDDY,
S/o. (Late) Ammireddy,
Near D.No. 4-101, Seethanagaram,
Kovvuru Road, Kakinada. ...Defendants
పై నెంబరు దావాలో కోర్టువారు ది. 16-12-2022న హాజరు అయి ఆక్షేపణలు తెలుపవలెనని నోటీసు పంపించగా మీరు కాపురం ఉంటున్న ఇంటికి తాళం వేసియున్నారు. కోర్టు Process Server ఫోన్ చేయగా మాకు సంబంధంలేదు అని చెప్పియున్నారు. కావున మీరు **ది. 04-01-2023 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో కోర్టువారు మీ పరోక్షమందు కేసు తీర్మానం చేయుదురు అని తెలియచేయడమైనది.
|| By Court Order ||
బొగ్గవరపు గోకులకృష్ణ, అడ్వకేట్
కాకినాడ. మెయిన్ రోడ్, కాకినాడ.
ది.23-12-2022 సెల్ : 94401 09774